సమస్యలు పరిష్కరించకుంటే ..

సమ్మె ఉధృతం

● 10వ రోజు అంగన్వాడీల సమ్మె ● వంటావార్పు, భిక్షాటనతో నిరసన



సిడిపిఓ కార్యాలయం ఎదుట వంటావార్పుతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె గురువారానికి పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా చిత్తూరు కొండారెడ్డిపల్లిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఏఐటియుసిల ఆధ్వర్యంలో అంగన్వాడీలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత పది రోజులుగా అంగన్వాడీల సమస్యను పరిష్కారం వైపు ఆలోచించకుండా నిర్బంధంతో సమ్మెను విరమింప చేయాలని ఆలోచనలో ఉందన్నారు. అలాంటి ఆలోచనలను అంగన్వాడీల ఉద్యమాన్ని చూసి వారి ఐక్యతను ప్రదర్శన ప్రతిష్టను చూసి ప్రభుత్వ బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరించారు. అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతున్న అంగన్వాడీ ఉద్యమంపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడానికి ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా పిడి సమ్మెలో ఉన్న అంగన్వాడీలపై తప్పుడు ప్రచారాలకు దిగుతూ బెదిరింపులు పాల్పడడం మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలో చేతగాని జిల్లా అధికారి ఇప్పుడు మాత్రం విజిట్లు పేరుతో జిల్లా అంతా తిరగడం ఏమిటి అని ప్రశ్నించారు. ఐరాల, జీడి నెల్లూరు, బంగారుపాలెం, కుప్పం, పుంగనూరు సిడిపివోలు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో ప్రాజెక్టు కార్యాలయాలు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సమ్మె అయిన వెంటనే జిల్లా పిడి వ్యవహారంపై జిల్లా పీడీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఐసిడిఎస్ సంరక్షణ కోసం పరోక్షంగా సహకరించాల్సింది పోయి అధికార పార్టీ రాజకీయ నాయకులను రెచ్చగొట్టి అంగన్వాడీలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పిడి, బెదిరిస్తున్న సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెపై జిల్లాలో అధికారులు ఎందుకు అంత హైడ్రామా నడుపుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికే పది రోజులుగా ఎన్ని రకాల అవరోధాలు సష్టించిన సమ్మె ముందుకి వెళుతున్నదే తప్ప వెనక్కి వచ్చే ప్రసక్తే లేదని రాష్ట్రప్రభుత్వం సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. రోజురోజుకు సమ్మెకు మద్దతు పెరుగుతుందంటే వారు చేస్తున్న పోరాటం న్యాయమందని గుర్తించాలని హితవు పలికారు. అయినా దౌర్జన్యం చేస్తామంటే దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండన్ నాయకులు గోపీనాథ్ రమాదేవి, మణి, అంగన్వాడి నాయకులు సుజిని, ప్రభావతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

భిక్షాటనతో అంగన్వాడీల నిరసన

పుంగనూరు: అంగన్వాడీల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించకుంటే జగన్ దిగిపోవడం ఖాయమని యూనియన్ నాయకులు జ్యోతి, ధనలక్ష్మిలు హెచ్చరించారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్లు పదవరోజు పుంగనూరు- మదనపల్లి జాతీయ రహదారిపై భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు లలిత, నైలు, ఆయుష, మీరా కుమారి, రెడ్డి ప్రభ తదితరులు పాల్గొన్నారు.


పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డివి.మునిరత్నం, వేలాయుధం, డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పదవ రోజులో భాగంగా సంఘీభావం తెలిపారు. వారి వెంట మనీ, రవికుమార్, ఆనంద , పార్థసారథి ఉన్నారు.

యాదమరి: అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె గురువారానికి పదో రోజుకు చేరింది. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు షకీలా, మండల అధ్యక్షురాలు మమత, ప్రమీల, అంబికా, వాణి పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మమత, ఏఐటీయూసీ రాధమ్మలు డిమాండ్ చేశారు. గురువారం పదోవ రోజు సమ్మె కొనసాగింపులో భాగంగా మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాల అంగన్వాడీ పాల్గొన్నారు.



పుంగనూరులో భిక్షాటన..



పలమనేరులో..



మానవహారం చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది



యాదమరిలో..

సమస్యలు పరిష్కరించండి..

కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వతీరును నిరసిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జేఏసీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, లోకనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న నెలకు ప్రభుత్వం ఇచ్చే జీతం ఏ మాత్రం సరిపోవడం లేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పోరాటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకపాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. మహిళా కార్మికుల ఎక్కువసంఖ్యలో ఉన్నారని పేరుకు పార్ట్‌టైం అని చెబుతూ ఫుల్‌టైం పని చేయించుకుంటూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు హామీ ప్రకారం అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

చిత్తూరు తరలి వెళ్లిన సోమల మండల సమగ్ర శిక్ష అభియాన్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

సోమల: సోమల మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తున్న సమగ్రశిక్ష అభియాన్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు గురువారం తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రమైన చిత్తూరులోని డీఈవో ఆఫీస్ ఎదురుగా నిరవధిక సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. తమ న్యాయమైన 15 డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలానికి చెందిన అస్లాం, లావణ్య, ఉమావతి, నారాయణ, రవి, సుమన్ బాబు, నరేష్, యతీశ్వరయ్య పాల్గొన్నారు.



సమ్మెలో సోమల సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది

గంగినేని చెరువు కట్టపై కొత్త లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజలు, వాకర్స్ సౌకర్యార్థం గంగినేని చెరువు కట్టపై మెరుగైన కొత్త లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. గురువారం ఉదయం కమిషనర్ చెరువు కట్టపై లైటింగ్ సామర్థ్యం పెంచే పనులను తనిఖీ చేశారు. చెరువుకట్టపై వాకింగ్ చేసే వారికి, మహిళలకు మరింత సౌకర్యవంతంగా ఉండడం కోసం లైటింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి వీలుగా 70 వాట్స్ బల్బుల స్థానంలో 150 వాట్స్ కొత్త బల్బులను ఏర్పాటు చేస్తున్నారు. ఈపనులను కమిషనర్ తనిఖీ చేశారు. బల్బుల నాణ్యతను పరిశీలించారు. చెరువు కట్టపై పరిశుభ్రత పనులు మరింత మెరుగుపరచాలని, కట్ట అంచుల్లో ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని ఆదేశించారు. కట్టను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని, పుట్టినరోజు వేడుకలు, ఇతరత్రా చిన్నపాటి సెలబ్రేషన్స్ చేసుకునేలా చెరువు కట్టను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో చెరువు కట్టపై వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. ప్రధానంగా యువత చెరువు కట్టపై పారిశుద్ధ్య పనులకు తమ వంతు సహకారాన్ని అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ రవీంద్ర లోకేష్, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



లైటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేద్దాం : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులు కలిసి పనిచేయాలని, జగనన్న పాలవెల్లువకు సంబంధించి ఇంకా పూర్తిస్థాయిలో సెంటర్లు ప్రారంభం కాని చోట వెంటనే పరిశీలించాలని, పౌరసరఫరాల వ్యవస్థ ద్వారా సరఫర అవుతున్న వస్తువుల సరఫరాను ఎండియు ఆపరేటర్ల ద్వారా డిప్యూటీ తహశీల్దార్లు పూర్తిస్థాయిలో పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, తహశీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు, డీఈఓ, జడ్పీ సీఈఓ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి, డిసిఓ తదితరులతో నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని. ఈ కార్యక్రమంకు సంబంధించి నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా క్రీడామైదానాలు, స్వాగత ఏర్పాట్లు, కావాల్సిన వసతులు విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఆడుదాం ఆంధ్రకు సంబంధించి లోగో ఖచ్చితంగా ఉండేటట్లు చూడాలని అన్నారు. ఆన్లైన్‌లో వరుస వారీగా క్రీడలను నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని 11 మండలాలలో 205 పాలకేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఇంకా ప్రాథమికంగా కొన్ని సాంకేతికపరమైన స్థానికంగా సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే సంబంధిత సిబ్బంది ఆప్రాంతాలకు వెళ్లి పరిష్కరించాలని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న మండలాలకు సంబంధించి అధికారులతో మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. పౌరసరఫరాల వ్యవస్థ ద్వారా సరఫరా చేసే వస్తువులను ఎండియు ఆపరేటర్ల ద్వారానే సరఫరా చేసే బాధ్యతను డిప్యూటీ తహశీల్దారులు నిర్వహించాలని, ఎండియు ఆపరేటర్లు సరుకులు సరఫరా చేసే ప్రాంతానికి వాలంటీర్లు వెళ్లి నూతనంగా వచ్చిన యాప్‌ను ఇన్స్టాల్ చేయాలన్నారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి తులసి, డిసిఓ బ్రహ్మానందరెడ్డి, డీఎస్ఓ శంకరన్, స్పోర్ట్స్ అధికారి బాలాజీ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి

ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు



డ్వాక్రా మహిళలకు బట్టలు పంపిణీ చేస్తున్న విజయానందరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు భారీ ఎత్తున బట్టలు పంపిణీ చేశారు. స్థానిక అయ్యప్ప గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం చిత్తూరు నగరంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాడవాడలా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వద్ధాశ్రమంలో అనాథలకు అన్నదానం చేశారు. ఎమ్మెస్సార్ సర్కిల్లో బుల్లెట్ సురేష్, గాంధీ సర్కిల్లో రాహుల్ రాజారెడ్డి, పాత కోర్టు ఎదురుగా జ్ఞానజగదీష్, సంతపేటలో భూపేష్ గోపీనాథ్ నేతత్వంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. నగర మేయర్ అమ్ముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చిత్తూరులో..

శాంతిపురం: కేంద్రంలో వైయస్సార్ విగ్రహం ముందు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్, మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, చక్రపాణి రెడ్డి, సర్పంచులు భాస్కర్, ఏపీ జయరాం, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పేదల పాలిట పెన్నిధి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పాలఎకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. గురువారం మండల కేంద్రంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి అభిమానులు పంచి పెట్టి, అన్నదానం చేశారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ నారే సోమశేఖర్, సింగల్ విండో అధ్యక్షులు దత్తు రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగలిరేశ్వర పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పెనుమూరు మండలంలో మహాసముద్రం కుటుంబసభ్యులు దయాసాగర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో ఆఫీసు కూడలి వద్ద భారీ కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎంపీపీ హేమలత రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోవింద్ రెడ్డి, జడ్పిటిసి దొరస్వామి యాదవ్, వైస్ ఎంపీపీలు కోదండన్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో డిసిసిబి బ్యాంక్ చైర్‌పర్సన్ ఎం.రెడ్డమ్మ కష్ణమూర్తి, జిల్లా ఎంపీపీల అధ్యక్షుడు ఎం.రెడ్డప్ప ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. జడ్పిటిసి కేశవులు, వైస్‌ఎంపీపీలు రూపాజై కుమార్, నారాయణస్వామి పాల్గొన్నారు.

బైక్ నడుపుతూ అందరినీ అలరించిన మంత్రి



నగరిలో..

నగరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని ప్రజలు తమ జన్మదిన వేడుకల్లా జరుపుకుంటున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం పెద్దఎత్తున పార్టీశ్రేణులు పాల్గొనగా అప్లాయగుంట నుంచి పుత్తూరు పట్టణం మీదుగా నగరి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి నివాసం వద్ద గురువారం మధ్యాహ్నం వెయ్యిమందికి అన్నదానం చేశారు. పుత్తూరు ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు శిక్షణ పొందడానికి రూ.2.05లక్షల విలువగల కుట్టుమిషన్లు అందించారు. విజయపురం మండలంలో గతంలో ఇళ్లు నిర్మించుకొని పూత పనిచేసుకోలేక అలాగే వదలిపెట్టిన పేదలను గుర్తించి రూ.2.52 లక్షల విలువైన 3000 సిమెంటు బస్తాలను తన ఛారిటబుల్ ట్రస్టు నుంచి ఉచితంగా అందించారు. సత్రవాడ, కేవీపీఆర్ పేట, ఏకాంబరకుప్పం, కొత్తపేట ప్రాంతాల్లో పార్టీ నాయకులు బాలకష్ణ, గంగాధరం, మురుగ, పురుషోత్తం, బీడీభాస్కర్, బాబు, మోహన్‌రాజ్‌ల ద్వారా అన్నదానం, వస్త్రదానం చేశారు. మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్‌లు నీలమేఘం, హరి పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో..



గంగాధర నెల్లూరు: ఎంపీపీ అనిత, జడ్పిటిసి లక్ష్మీ ప్రియ, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ సీడిసిఎంఎస్ ఛైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, రాష్ట్ర గ్రీన్‌అండ్ బ్యూటిషన్ డైరెక్టర్ గుణరెడ్డి, మండల ఆర్బీకే అడ్వైజరీ కమిటీ చైర్మన్ బలరామిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, నేతలు మునిరాజురెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సదుం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను సదుంలో గురువారం వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో సదుం బస్టాండ్ కూడలిలో సిఎం కటౌట్లను ఏర్పాటు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పెద్దిరెడ్డి కేకును కట్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లోని ఇన్ పేషంట్స్‌కు బ్రెడ్స్, పండ్లను అందజేశారు. జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, పుట్రాజ్, రెడ్డప్పరెడ్డి, ప్రకాష్ రెడ్డి, కష్ణారెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

చౌడేపల్లి: సిఎం జన్మదినం సందర్భంగా స్థానిక బస్టాండ్ 52 కేజీల కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. సుమారు 1000 మందికి అన్నదానం చేశారు.ఎంపీపీ గాజుల రామ్మూర్తి, జడ్పిటిసి దామోదర్ రాజు, మిద్దింటి శంకర్ నారాయణ, అంజిబాబు, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

పుంగనూరు: మున్సిపల్ చైర్మన్ హలీం భాష, రాష్ట్ర జానపద కలల అభివద్ధి చైర్మన్ నాగభూషణం, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ సభ్యులు వర్క్ బోర్డ్ చైర్మన్ రహమతుల్లా, రూరల్ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్వేటినగరం: జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయం అని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కపాలక్ష్మీ కేక్‌కట్ చేశారు. గాండ్లమెట్ట కూడలి వద్ద ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం, వద్ధాశ్రమంలోని వద్ధులకు కూడా అన్నదానం చేశారు. సర్పంచ్ ధనంజయ వర్మ,మండల కన్వీన శేఖర్‌రాజు, మండల సిసిఎస్ కన్వీనర్ పురంధర్, పట్నం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ హరిత కుప్పయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ మణీ కుప్పయ్య, గురువారెడ్డి, జనార్ధన్, వెంకటేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సోమల: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమల, కందూరు, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి గ్రామాలలో ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ కేకులను కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమాస మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్లు రెడ్డప్ప, భాషా మసూద్, వెంకటరమణ పాల్గొన్నారు.

యాదమరి: చిత్తూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన చేశారు. ఎంపీపీ సురేష్, హరి నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



న్యాయవాదుల దీక్షకు టిడిపి, జనసేన మద్దతు



ప్రజాశక్తి- పుంగనూరు: భూ హక్కు చట్టంకి వ్యతిరేకంగా పుంగనూరు న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెలుగుదేశం, జనసేన పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయి. స్థానిక మినీబైపాస్ రోడ్డులోని కోర్టు సమీపంలో న్యాయవాదులు చేపట్టిన రిలే దీక్ష గురువారం మూడో రోజుకు చేరుకున్నది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకొస్తున్న నల్లచట్టాలలో భాగంగా భూహక్కు చట్టం (యాక్ట్ 27) వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని, ఈచట్టం వల్ల భూవివాదాలలో రాజకీయ జోక్యం అధికమవుతుందని అన్నారు. పేదలకు అన్యాయం జరుగుతుంది అని, వెంటనే ఈచట్టం విషయంలో అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం న్యాయవ్యవస్థలను అపహాస్యం చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చెయ్యాలని, రద్దు చెయ్యకపోతే తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేస్తామన్నారు. న్యాయవాదులకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని చెప్పారు. న్యాయవాది వెంకట ముని, టిడిపి పుంగనూరు రూరల్ అధ్యక్షుడు మాధవరెడ్డి, ఆసురి బాలాజీ, సివి రెడ్డి, పోలీస్ గిరి, సద్దాం, జనసేన పార్టీ నాయకుడు పగడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వామిసేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లిలోని అభీష్టద మత్యుంజయశ్వర స్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణబట్టి గురువారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి, మహేష్ స్వామిలు న్యాయమూర్తి దంపతులు కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు కడియాల రాజన్న, కడియాల మహేష్ బాబు రఘు స్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలి


చిత్తూరులో..

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాణిపాకంలో నిర్వహించబడిన చెకుముకి మండల స్థాయి కాంపిటీషన్ టెస్ట్‌లో మొదటి స్థానాన్ని జడ్పీహెచ్ఎస్ఎం పైపల్లె విద్యార్థులు వి.బిందుప్రియ, ఎస్.రోహిత్, డి.చేతన్‌లు సాధించారు. అలాగే గవర్నమెంట్ హైస్కూల్ బరాల విద్యార్థులు ఎస్.మహేశ్వరి, పి.నికిత, కే.పావని ద్వితీయస్థానాన్ని పొందారు. పుత్తరమద్ది జడ్పీహెచ్ఎస్ నుండి కె.రోహిత్, కే.మదన్ కుమార్ తతీయస్థానాన్ని పొందారు. వీరికి ఎంఈవో రిసింద్ర బాబు, హెచ్ఎంలు, జెవివి బరాల మండల బాధ్యులు సురేంద్రబాబు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. వారు మాట్లాడుతూ మూఢనమ్మకాలను విడిచిపెట్టి శాస్త్రీయ దక్పథాలను ఏర్పరచుకొని శాస్త్రీయతతో కూడిన మూఢనమ్మకాలు లేని నవసమాజాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

చిత్తూరు అర్బన్: జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చిత్తూరు, గుడిపాల ప్రాంతాల్లోని 46పాఠశాలలకు చెందిన విద్యార్థులు చెకుముకి పోటీల్లో పాల్గొన్నారు. ఈపోటీల్లో విజేతలకు గురువారం స్థానిక విజయం విద్యాసంస్థల్లో జేజీఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెన్నకేశవనాయుడు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.


కార్వేటినగరంలో..

కార్వేటినగరం: మూఢనమ్మకాలను నిర్మూలించి నవసమాజ నిర్మాణంలో విద్యార్థులు రాణించాలని మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ అన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పరీక్షలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈ పోటీల్లో శ్రీకృష్ణ నరసింహ పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయస్థానంలోను, కేఎంపురం ఉన్నతపాఠశాల తతీయస్థానంలోను విజేతలుగా నిలిచిందన్నారు. అనంతరం పోటీపరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఎంఈవో-2 మనోహ్యాచార్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి శేఖర్, హెచ్ఎం గాయత్రీదేవి, ఉపాధ్యాయులు వెంకటరత్నం, గురుప్ప పలువురు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: విద్యార్థుల్లో తార్కిక ఆలోచనలను చెకుముకి సంబరాలు పెంపొందిస్తుందని జిల్లా జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ అరుణ శివప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి సంబరాలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా విద్యావిభాగం కన్వీనర్ అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ మండలంలో 11 పాఠశాల నుండి 14 టీములతో 42మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈనాటి విజేతలు జనవరి 7వ తేదీన పలమనేరులో జరిగే జిల్లాస్థాయి పోటీకి అర్హత పొందుతారని తెలిపారు. మూఢనమ్మకాలను తొలగించి విద్యార్థుల్లో తార్కిక ఆలోచనలను రేకెత్తించడానికి చెకుముకి పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి సంబరాల్లో ప్రభుత్వ బడులల్లో ప్రథమ స్థానాన్ని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన పల్లవి, త్రివేణి, ధనుష్, ద్వితీయస్థానాన్ని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రేవతి, హేమ, లహరి, తతీయ స్థానం తంబుగానిపల్లి ఉన్నత పాఠశాల చెందిన శేషు, చరణ్, లాస్యలు సాధించారు. ప్రైవేటు పాఠశాలలో ప్రథమ స్థానం విజేత ఉన్నత పాఠశాలకి చెందిన యువదీప్, స్నేహిత్ జాహ్నవి, ద్వితీయ స్థానం సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలకు చెందిన సాయి దేదీప్య, తన్మయ, జానకిలు పొందారు. సైన్సు ఉపాధ్యాయులు పిల్లారప్ప, ప్రభాకర్ నాయుడు, సురేష్‌బాబు, హరికష్ణ గజేంద్ర, గంగరాజు పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో..


పుంగనూరులో..

నిండ్ర: చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. వికేట ఉపసర్పంచ్ అశ్వత్ ఆధ్వర్యంలో బాలుర, బాలికల వసతి గహాలతో పాటు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమీం ఖాన్ పాల్గొన్నారు.

పుంగనూరు: జన విజ్ఞాన వేదిక ద్వారా నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందింపచేస్తుందని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను గురువారం మండల కేంద్రంలో జెవివి పట్టణ కార్యదర్శి బి.రామలింగప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గత 33సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక తెలుగు విద్యార్థుల కోసం టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నదని అన్నారు. పాఠశాలస్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో రూరల్, అర్బన్ స్కూళ్లకు కలసి 430 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. వీరిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు మండలస్థాయికి ఎంపిక చేసినట్లు చెప్పారు. పాఠశాల స్థాయికి సంబంధించి పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్, కేజీబీవీ స్కూల్, జడ్పీహెచ్ఎస్ గూడూరుపల్లితో పాటు చైతన్య, ఇంపల్స్ స్కూల్, అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు జనవరి 7న జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రథమస్థానం పొందిన వారు ఫిబ్రవరి 10, 11 రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు పాల్గొంటారని చెప్పారు. జిల్లా స్థాయికి ఇంపల్స్ ప్రైవేట్ స్కూలు విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు.

బైరెడ్డిపల్లి: బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షలో గవర్నమెంట్ స్కూల్ విభాగంలో ఏపీ గురుకుల పాఠశాల కమ్మనపల్లి మొదటి, రెండవ స్థానంలో నిలువగా, మూడవ స్థానం ఏపీ మోడల్‌స్కూల్ కైవసం చేసుకుంది. ప్రైవేట్ పాఠశాల విభాగంలో అగస్త్య పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథయ్య, జెవివి జిల్లా అధ్యక్షులు గిరిధర్‌మూర్తి బహుమతులను పంపిణీ చేశారు. జెవివి మండల అధ్యక్షులు శశి కుమార్, ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా, తిరుమలేష్, చంద్ర, సుల్తాన్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చిత్తూరులో..

క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నవ్య శ్రీ


పోటీలలో గెలుపొంది బహుమతిని అందుకున్న నవ్యశ్రీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: పిల్లలు శాస్త్రసాంకేతిక రంగాల్లో అభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు శాంతి అన్నారు. ఈ సందర్భంగా కౌశల్ - 2023 క్విజ్ పోస్టర్, పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్-49 కొత్తపల్లిమిట్టలో తొమ్మిదవ తరగతి చదువుతున్న జి.నవ్యశ్రీ విద్యార్థిని 'భారతీయ విజ్ఞాన మండలి' (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్‌ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ బుధవారం నవ్యశ్రీ ప్రతిభను చూపారు. కార్వేటినగరంలోని డైట్ కాలేజీలో నిర్వహించబడిన కౌశల్-2023 క్విజ్‌పోస్టర్ పోటీలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు. ఆమెకు ప్రశంసా పత్రంతోపాటు రూ.2వేలు నగదును బహూకరించారు. నవ్యశ్రీని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఈవీఎంలపై అవగాహన



ప్రజాశక్తి- శాంతిపురం: రాళ్ళబూదుగూరు గ్రామసచివాలయంలో ఈవీఎంలపై ప్రజలకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో ఓటు ఎలా నమోదు చేయాలి, పనితీరు ఓటు ఎలా ఉపయోగించాలన్న విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు దగ్గర ఓటు ఎలా సద్వినియోగం చేసుకోవాలో మాక్ ఓటింగ్ వేయించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యోగానంద, వీఆర్వో రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సివనిత, సుబ్రహ్మణ్యం రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

మాంబేడులో 'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్రవంతి రెడ్డితో పాటు, జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు పురుషోత్తం, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బెనర్జీ, వెంకటేష్, రాఘవ, లతీష్, గోపతి మునిరత్నం శెట్టి, రుద్ర, జన సైనికులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్ నిర్వహణ

ప్రజాశక్తి- శాంతిపురం: స్థానిక మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్, మాక్ పార్లమెంట్ విద్యార్థులు ఎంతో చక్కగా నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఉత్సాహంతో వివిధ రకాల రాష్ట్రాలకు సంబంధించిన ఆహార పదార్థాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించి అందరికీ పంచిపెట్టడం జరిగింది. కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆహార పదార్థాలను రుచి చూసి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. తదనంతరం మాక్ పార్లమెంట్ నిర్వరహించారు.సోషల్ డిపార్ట్మెంట్ సంబంధించిన షమీం, మురుగన్, ప్రసన్న పాల్గొన్నారు.

క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభం

ప్రజాశక్తి- కార్వేటినగరం: క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభంగా చేయవచ్చని వెదురకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగాధిపతి డాక్టర్ ఎస్.రుష్మ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రా విభాగాధిపతి డాక్టర్ ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు వేద గణితంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుష్మ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో గణితం చాలా కీలకమని, వేద గణితంలోని సులభ సూత్రాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ గణితం మానవ జీవితాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. కళాశాల అధ్యాపకులు బాల సుబ్రమణ్యం ఆచారి, సీఎన్.లత, హరిబాబు, శివరామకష్ణ, జోగి ప్రసాద్, లావణ్య, భార్గవి పాల్గొన్నారు.

'గ్రామాధికార పునరుద్ధరణ సర్వే' పక్కాగా చేయండి

డిఎల్ఎస్ఏ కరుణ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్ఎస్ఏ కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్
గ్రామాధికార పునరుద్ధరణ కార్యక్రమంపై బాగా పనిచేయాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ డిఎంకె.తులసితో కలసి మండల, జిల్లా సమైక్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ గ్రామాధికార పునరుద్ధరణ సర్వే కార్యక్రమం గ్రామాలలో కావలసిన కనీస అవసరాలైన కుళాయిలు నీటి సౌకర్యం, డ్రైనేజీ, రోడ్లు, స్కూలు, రేషన్ కార్డులు ఇల్లు జీవనోపాదులకు సంబంధించిన వాటి గురించి సర్వే పారదర్శకంగా చేసి పంపించాలన్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తాయని ఈ నిధులతో గ్రామాలు అభివద్ధి చెందుతాయన్నారు. జిల్లా సమాఖ్య సభ్యులతో గ్రామాల్లో పేదరికానికి గల కారణాలు, పేదరిక నిర్మూలన చేయుటకు ఎలాంటి చర్యలు చెప్పటితే పేదరికాన్ని తొలిగించవచ్చునని అన్నారు. పిడి తులసి మాట్లాడుతూ గ్రామస్థాయిలో సభ్యులు మహిళల సంఘ సమావేశంలో మహిళల అభివద్ధి వంటి విషయాల చర్చించుకోవాలని అన్నారు. సమావేశంలో ఐబీడీపీఎం వెంకటేష్, ఫైనాన్స్ డిపిఎం రవి, ఏపిఎంలు నీరజ, అరుణ, హేమ, అనురాధ ఖాదరవల్లి పాల్గొన్నారు.

ఘనంగా జాబ్ మేళా



ప్రజాశక్తి- నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనరల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం ప్రస్తుత చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల జాబ్ మేళా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. టెలివిజియన్స్ కంపెనీ హైదరాబాద్, పేటీఎం కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. టెలికాన్ఫెరెన్స్ కంపెనీ హెచ్ఆర్ శివ మాట్లాడుతూ టెలికస్టమర్ అసోసియేషన్ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.16000 నుండి 21000ల వరకు జీతం ఉంటుందని, ఎంపికైన వారు హైదరాబాదులో జాబ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. పేటియం కంపెనీ హెచ్ఆర్ మాట్లాడుతూ కంపెనీలో ఫీల్డ్‌సెల్ఫ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎంపికైన వారికి నెలకి రూ.21000వేల జీతం ఇవ్వబడుతుందని, ఎంపికైన విద్యార్థిని తమ తమ పరిసర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్వ్యూలో టెలికాన్ఫరెన్స్ కంపెనీకి 86మంది హాజరుకాగా 45మంది షార్ట్ లిస్ట్, పేటీఎం కంపెనీలకు 30మంది హాజరు కాక 25మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఫిబ్రవరి రెండో వారంలో జాబులకు జాయిన్ అవుతారని తెలిపారు. జేకేసి సమన్వయకర్త డాక్టర్ పంకజ, జెకెసి ఫుల్ టైం మోటర్ ఆర్.లాల్ బాషా పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన మారెమ్మ గుడి శిథిలావస్థలో ఉండటంతో గ్రామస్తులందరూ పునఃనిర్మాణాన్ని చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్ పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి గురువారం గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. గుడి నిర్మాణానికి తమ వంతు సాయం అందిస్తామని హామి ఇచ్చారు. వారి వెంట రెడ్డి వీనస్, శైలేష్ చక్రవర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వ లబ్ది: ఎంపీపీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రతి ఇంటికీ ప్రభుత్వం లబ్ది చేకూర్చిందని ఎంపీపీ అమరావతి అన్నారు. గురువారం మండలంలోని మొగిలి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలని కార్యక్రమం సర్పంచ్ మనోరమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి లబ్ది చేకూర్చాలని ఉద్దేశంతో పలు సంక్షేమ పథకాలు ప్రారంభించారని తెలిపారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉమా శంకర్, త్యాగరాజులు, కిషోర్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మైదానాన్ని సిద్ధం చేయండి : ఎంపీడీవో

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: 'ఆడుదాం ఆంధ్ర' క్రీడామైదానాన్ని సిద్ధం చేయాలని ఎంపీడీవో కష్ణయ్య అధికారులు ఆదేశించారు. గురువారం కటికపల్లి గ్రామ సచివాలయం సమీపంలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడామైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు జరుగుతాయని, దీన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు.

నేడు మామిడి పూతపై సదస్సు

ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఈనెల 22వ తేదీ శుక్రవారం మామిడి పూతపై సదస్సు నిర్వహిస్తున్నట్టు ఉద్యానవన శాఖాధికారి లక్ష్మీప్రసన్న ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మార్కెట్ యార్డ్‌లో ఉదయం 10 గంటలకు మామిడిలో పూత, పిందె దశలో సస్యరక్షణ పద్ధతులపై శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం జరుగుతుందని ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీరో అకౌంట్లు ప్రారంభం

సింగిల్ విండో సొసైటీ సీఈవో విజయకుమార్ రెడ్డి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు మొదలుకొని పెద్దల వరకు జీరో పర్సెంట్ ద్వారా బ్యాంక్ అకౌంట్‌ను ప్రారంభించడానికి వినియోగించుకోవాలని సింగిల్ విండో సొసైటీ సీఈవో విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామానికి చెందినవారైనా వ్యక్తులు ఆధార్‌కార్డు కలిగి ఉన్నట్లైతే అలాంటి వారందరికీ గంగాధరనెల్లూరు డిసిసిబి బ్రాంచ్ బ్యాంకులో జీరో అకౌంట్ ఖాతాల ప్రారంభిస్తున్నామని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు స్థానిక సింగిల్ విండో సొసైటీలోని కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

రాయలసీమ జిల్లాల

ఎరుకల సంఘం ఉప కార్యదర్శిగా రాజా

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రాయలసీమ జిల్లాల ఎరుకల సంఘం ఉప కార్యదర్శిగా రాజాను ఎన్నుకున్నట్టు రాజా గురువారం ఓ ప్రకటనలతో తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన ఏపీ ఎరుకల సంఘం అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తికి ఈ సందర్భంగా ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఏపీలో ఎరుకల హక్కుల పరిరక్షణకు తనవంతు కషిచేసి సంఘాన్ని, కులాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి- సోమల: ఈనెల 23వ తేదీ శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని వైష్ణవాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లను ఉత్తర వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు సౌకర్యాలను చేస్తున్నారు. మండలంలో అతి పురాతనమైన శ్రీ భూనీలా సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో టిటిడి వారిచే వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కమ్మపల్లి, బురుజుపల్లి, నెల్లిమంద, నంజంపేట వెంకటేశ్వర స్వాముల వారి ఆలయాలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను నిర్వాహకులు చేపట్టారు.

ఆధునిక పరిజ్ఞానంతో విద్యాబోధన అవసరం

విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ


చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యార్థులు 8వ తరగతి నుండి ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు శాస్త్రవేత్తలు అవ్వాలన్న గోల్స్ పెట్టుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గిరింపేట నందు ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి విజేయేంద్ర రావుతో కలసి బైజుస్‌టాబ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనబడి, నాడు- నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 8 వ తరగతి చదివే 18, 130 మంది పిల్లలకు, 3357 మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం 21,487 ట్యాబ్స్ పంపిణీ చేయడం జరిగిందని, 2023 - 24 విద్యాసంవత్సరంలో చిత్తూరు జిల్లాలో 448 పాఠశాలల్లో చదువుతున్న 17,355 మంది పిల్లలకు రూ.57,27,15000 విలువ గల ట్యాబ్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ట్యాబ్ లోను ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్ సబ్జెక్టులతోపాటుగా సందేహాలను నివత్తి కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్స్టాల్ చేయబడిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చంద్రశేఖర్, ఎంఈవో సెల్వరాజ్, పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసమే బైజూస్ ట్యాబులను పంపిణీ చేస్తోందని సర్పంచ్ డివి. డిల్లెయ్య అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ట్యాబులను స్కూల్ ప్రధానోపాధ్యాయులు శాంతి ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ఎంఈవో సబర్మతీ, మాజీ సర్పంచ్ విజయబాబు, కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకునేందుకే బైజుస్ ద్వారా ట్యాబ్ పంపిణీ చేపడుతున్నట్టు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పాలకూరూ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబుల పంపిణీ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ఎంపీపీ శిరీష్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద, ఎంఈఓ 2 రమేష్ బాబు పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో..

సదుం: స్థానిక జడ్పీ హైస్కూల్లోని 120 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తెలిపారు. సదుం జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప మాట్లాడుతూ గ్రామీణప్రాంత విద్యార్థులందరూ పాఠశాలదశ నుండే సాంకేతిక విద్యను అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ అమరావతి పుట్రాజు, ఎంఈఓ శ్రీరాములు పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఈఓ శివరత్నమ్మ గురువారం ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన ట్యాబులను పంపిణీ చేశారు. వైస్ఎంపీపీ ప్రభాకర్, తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో నాగరాజు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లెపల్లి హైస్కూల్‌లో గురువారం ఎంపీపీ అనిత, జెడ్పిటిసి లక్ష్మీప్రియ, వైస్ ఎంపీపీ హరిబాబు, ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో. మండలంలోని అన్ని స్కూళ్లకు కలిపి 170 బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సర్పంచ్ గంగయ్య, హెచ్ఎం సుబరత్నమ్మ, టీచర్లు పాల్గొన్నారు.

చౌడేపల్లి: మండలంలోని మేకల చిన్నేపల్లి, మర్రిమాకులపల్లి, పుదీపట్ల పాఠశాలల్లోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తొలివిడతగా 170 ట్యాబులు మంజూరు అయ్యాయని వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, ఆరోగ్య కేంద్రం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కళ్యాణ భరత్, ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు తొండా శ్రీరాములు, సర్పంచు షంషీర్ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానంతో డిజిటల్ విద్యాబోధన అవసరమని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ పిల్లే ఆధ్వర్యంలో ట్యాబులు పంపిణీ చేశారు. మాదనపల్లి సర్పంచ్ నాగలక్ష్మి రమేష్, ముత్తుకూరు ఎంపీటీసీ పద్మా సుబ్రహ్మణ్యం, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యాదమరి: ప్రతివిద్యార్థి విద్యలో రాణించాలని జిల్లా జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బైజుస్ ట్యాబ్ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, ప్రసాద్ మాట్లాడుతూ మండలం మొత్తానికి 406 ట్యాబ్‌లను ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఉన్నత పాఠశాలలో చదువుతున్న 133మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఎంపీపీ సురేష్, వైస్ఎంపీపీ రవి నారాయణ రెడ్డి, హెచ్ఎం గిరి రాజారావు, ఎంఈఓలు రుక్మిణి, ప్రసాద్ పాల్గొన్నారు.


యాదమరిలో..